ఆంధ్రభూమి వినోదవిజ్ఞానాంధ్ర

ఆదివారం 22-2-1976

నృసింహ క్షేత్రమైన వేమంగల్లులో జన్మించిన

కొఱవి గోపరాజు

శ్రీమత్పర్వత నందనా తనులతా
క్లిష్టాంగమై దాహరా
కామత్యంబున నున్న ఏణాక్షుం
డాకుల్ యెప్పు మ
ద్దామంబౌ శశికాంతి వుప్పరుచు
నొందంగా జటాపల్లవ
స్తోమంబౌ హర పాదరాతమ
నతింతు న్వాక్పుల వాప్తికిన్.—

ఈ పద్యరత్నము కొఱవి గోపరాజు గారి కృతి రత్నమైన సింహాసన ద్వాత్రింశికలోని ప్రారంభ పద్యము. ఇంచుమించు ఇట్టి పద్యమునే సుమారు ఐదు వందల సంవత్సరముల తరువాత తన జన్మభూమియైన వేమంగల్లు వివాసి యైన కవి నోట గోపరాజుగారు పలికించినారు. నా తమ్ముడైన చి॥ నంబి శ్రీధర్‌రావు గోపరాజుగారి పేరు విన్నాడే కాని ఈ గోపరాజు మా వేమంగల్లు వివాసియని యెఱుంగడు. అతని కావ్యరత్నమైన సింహాసన ద్వాత్రింశిక పరిచయ మంతకంటె నెఱుంగడు కాని ఇంని ద్వితీయకృతి లింగరాజపేశ్వర శతకమును గోపరాజుగారివంటి పద్యముతోనే ప్రారంభించినారు.

శ్రీ శీతాచల కన్యకాతనులతన్
శీతాంశుదృష్టి ప్రభా
శేషామృతధారలన్ వినుల
గంగాంబస్వరంగాలతో
బ్రాశస్త్యంబగు తన్యధారణములో
పర్దిల్లగా జేయు త్ప్ర
ఖ్యాతశక్తిన్ భజియింతు మోక్ష
మొదలన్ శ్రీలాంకరామేశ్వరా

గోపరాజుగారు పర్వతనందనా తనులతా శ్లిష్టాంగమై హరపాదరాతమును వాక్పులావాప్తికి నతించెను. ఇచట శ్రీధరుడు. శీతాచల కన్యకాతనులతయైన హరశక్తి వృక్షమును మోక్షమును కొఱకు భజించెను. ఇదువుడును హరవృక్షమునే యాశ్రయించిరి. ఇట్టి గోపరాజుగారు మా జన్మస్థలమైన వేమంగల్లులో జన్మించి యుండెనను మా పూర్వ సుకృతము.

గోపరాజుగారు తన కావ్యారంభములోని యవతారికలో రానున్నవారికి వివాదము లేకుండ తన వంశమును గూర్చి, కాలమును గురించి, జన్మస్థలమును గురించి వివరముగా తెలిపి యుండెను.

గోపరాజుగారు తన వంశమును గూర్చి యిట్లు చెప్పెను.

"కలుష మందలిక భేకపణీంద్రు
తన రాయ గజ గంధ
వారణ వ్యాతి మెఱసి:
వీరిఘోట్ట పీఠాకుడాదూర పిరుద
విరోధి కళింగ నిరోధి యనగ:
వెలసి నానాటికి వెలనాటి పృథివీశ్వ
రుని రాజ్యభార నిర్వుడిఘ్నుగ
నారెలు గన్నకీలఅవలుఁదేలు
గులు దనలిదువందియు దగిలికొలువు:
నెరిడి నివర ప్రోలు నెలవుగా
టూనుర
వంశ సాగిరామ్యతాంతుమూర్తి
శక్రవ రిమాన్య నౌన్యుధనిన్యంధు
చిత్రమార్కి పీఠురు వెన్నెపిఠురు."

ఇట్లు వెలనాట పృథివీశ్వరుని రాజ్యభార ధుర్యుడైన వెన్నెపిఠురు గోపరాజుగారి వంశక్రమ సనదిపోర్లు (వంశవారీలు) వారి నెలవైయుండెను. ఆశ్వాసాంత గద్యంలో కూడ వెన్నయామాత్యుని గురించి గోపరాజు లిట్లు చెప్పెను:

- "ఇది రాయగంధవారణ వైరిమండలిక భేకపణీంద్ర వీరిఘోట్ట పీఠాధారి బిరుద ప్రకట చారిత్ర కళింగ దేశ నిర్మూలధామ త్యాగనాగార్జున కర్ణాట ప్రదేశాంధ్ర మహారాష్ట్రి భూపాల రూప సూపురసుందర చరణారవింద సనదిపోర్లి పురవరాధీశ్వర వెలనాట పృథివీశ్వర రాజ్య సముద్ధరణ శ్రీ కొఱవి వెన్నయామాత్య పౌత్రుడు కసవరాజును కనెను. కసవరాజు రాజా మల్లన నరేంద్రునకు బరిచరుగురువైన శైవాచార ప్రతిమ సింహాసనాధిష్ఠాతలైన బ్రహ్మదేవ యోడయలకు నల్లురు కాగలిగెను.

వీరి యింటి పేరు కొఱవివారు. కవుల చరిత్రలో కోవెలవారని యున్నది. కాని ఆశ్వాసాంత గద్యల వలన ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని జాతపత్రి ప్రతి యాధారముగా వీరు కొఱవివారె యగుచున్నారు. ఈ నిర్ణయము 'సింహాసన ద్వాత్రింశిక, వీరికా కారులు వివరముగా తెలిపియున్నారు. కవుల చరిత్రలో కవి కాల నిర్ణయము పదునేడవ శతాబ్దమని యున్నది. కాని ఇటీవల కవి చరిత్రలు నిర్ణయించినట్లును, బ్రా॥ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారి వీరిక యాధారముగాను కొఱవి గోపరాజు పురాణ యుగమునకు చివర ప్రబంధ యుగమునకు కించిత్ పూర్వము ఎదునేనవ శతాబ్దము చివరి భాగమున వెలసియున్నాడని నిర్ణయింపబడెను. ఇతడు గావించిన కవిస్తుతి కూడ కలికాల నిర్ణయమునకు చక్కని వివరణ మిచ్చుచున్నది. అందిట్లు కలదు.

"ఆ భారత పర్వత్రయ । మేభారత
వర్ణమెల్ల
నెఱుఁగదెనుఁగునన్ । శ్రీ భారతి
గతి జెప్పిన
నాభావుకుడను దలంతు నన్నయ
భట్టున్"

"లేమల వాడి కకుచిన్లై
లేమల వాడం జరించు లేమల
వాడం
దామెఱసివీ భీముని నుత
భీముని బలభీము నినుత భీమున్
దలతున్"

"అసమ హుంకార్కి బాస్కరు
మహామతి బిల్లన పట్టిపీర రా
జును, పసు నారాజు, గవి
సోమును దిక్కన సోబూయాజిగే
తన కవి రంగనాథును చితజుని
సజ్జనాచిరాజు సో
మను, నమరేశ్వరుండిలతు మఱుల
చంద్రుల సత్కవీంద్రులన్"

పిల్లన మల్లి విరాజును మతింపుటచే క్రీ॥ శ॥ 1460 దాటయే కవి జీవించినాడని అనుకొనవచ్చును. సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర పీఠికలలో కూడ, కవికాలము 1430 ఘండి 1490 అని ఈయబడినది.

కవి జన్మస్థలము. నివాస సుమ వేమంగల్లు అని చెప్పెను. ఈ వేమంగల్లు నిజామాబాదు మండలమున ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నిందాపాన్యపీఠానినిలయమగు వేమంగల్లు ఇచట స్థలపురాణము క్షేత్రమాహాత్మ్యము నింబాపలమని పేర్కొన్నది. వేమంగల్లునకు సంస్కృతీకరణము నింబాపురము. ఓరుగల్లు ఏకశిలానగరమయినట్లే వేమంగల్లు నింబాపలముగా మారినది. ప్రస్తుతము ప్రముఖ్య పరముగా వేమంగల్లు భీమ్‌గల్లు అనివాడుచున్నారు కవుల చరిత్రలు కాలనిర్ణయమును

(మిగిలిన 5వ పేజీలో)

కథానిక

"బావమ్మగారూ-బహాదురీ"

అది సంధ్యాసమయం

చీకటిగా కొండల్లోక్కుంలోతున్న సూరీడు. ప్రకృతిమాత నీలోని మధ్య బంతిలా బాసిల్లుతున్నాడు. చీకటిగా వున్నచోట్ల చలిచలి ప్రాంతాలు మేలిమి బంగారుఛాయలో మెరిసిపోతున్నాయి రిత్నాలు, "ఒలకపోసినట్లు"గా దీపిస్తున్నాయి. అల్లంత దూరాన మేడపైన వున్న మా వూరి చెఱువు.

మనము "కాఫీకోసం" అరాట పడుతుంటే.

కాదు బావమ్మగారికోసం వెతికాడు.

కిటికీగుండా బయటకు తొంగి చూస్తే, మా పెరటిలోని కనిపిస్తుంది. బావమ్మగారిసేవాభాగ్యానికి నోచుకున్న మా పెరటిలోని ఆవిడ విశాల హృదయం మన్నిస్తూ. దినదినప్రవర్ధమానంగా వృద్ధిచెందుతూంది.

"నాగమల్లి" పాదుకు అల్లంత దూరంలో వున్న మా బావమ్మగారు. బెండకాయల్ని తెంపుతున్నట్టుంది. బెండకాయలు లేతగా అంతకంటె మృదువుగా వున్నాయ్ అందుకే కాబోలు బెండకాయల్ని అదేవాళ్ళు చేతివేళ్ళతో పోల్చారు.

మొదట నేనూ ఏమో అనుకున్నా విజయలో ఎరిచయ దాన్యం కల్గిన వాకూ అమాట నిజమే అనిపించింది.

కొసు 'విజయ' అందమైన 'విజయ' ధూపం నుదిటిలో మెరిసిపోతూనే నాలో ఆ వ్యక్తి సహస్రపీఠాతంటువులేవో కదిలేయి.

మనసు ఆనందంతో ఎరుపుతింపగా బస్సు ఆలపరిచింది. మా బావమ్మగారికి బెండకాయ వేపుడు అంటె ఎంతో ఇష్టం. అంతేగాదు ఇంటికి వచ్చినప్పుడు. ప్రాక్టికలీగా దాని రుచి చూడాగాని మరిచిపోలరు.

మా 'బావమ్మగారు' గదిలో కాలు పెట్టడంతో నేను ఈ లోకంలోకి వచ్చాను.

"పెద్దలు ఏదేని తీరికి అన్నారా?

నాగమల్లి సంపయ్య

నంబి జనార్ధనాచారి

బ్రహ్మచారి నుదిరిగా. బెండకాయము దిరినా పనికిరాదట" అంది బావమ్మ, బుట్టలో వున్న ముదురు బెండకాయలేదుకు. నాకు తెలుసు మా బావమ్మగారి మాటలకు రెండు దిక్కుల పదును. అసి' బెండకాయలు ముదిరిన మాట వాస్తవమె అయినా నేను మాత్రం ఇంకా ఒంటరిగా వున్నానని మాబావమ్మగారికోపం.

ఎవరో అన్నారు 'అడివారి మాటలకు అర్థాలు వేరు' అని అది ఏమైనాగాని 'మా బావమ్మగారిమాటలకు అసలు అదుళే వుండదు'

మళ్ళీ మా బావమ్మ అదే సౌది మొదలెట్టడంతో నాలో కోపం ముంచుకొచ్చింది.

'అబ్బా-బావమ్మా. పెళ్ళో పెళ్ళో అఱిటూ మొత్తుకొంటూ-ఆ పెళ్ళికూతురేదో చూపించకూడదూ. ఎం చక్కా నాతోటాటు ఇపుడె తీసుకెళ్లాను! అన్నాను కాస్త విస్మయంగా"పేమిటే మిటి! ఒరేసీ పతి మంతా. ఎవతికో పెళ్లి కాకుండానే పీతో వచ్చేది. అయినా నువ్వునూ పెళ్లి చేసుకోవాలిగాని ఈ ప్రపంచంలో ఆడపిల్లలేకదువ్వటా ఆ తొంక తిరుగుడెందుగ్గాని "పెళ్లి చేసుకుంటాను" అని ఒక్క మాట చెప్పరా! అప్సరసలాంటి అమ్మాయిల్ని పందిమందిని తెస్కి నీ ముందుంచుతాను" అంది మా బావమ్మ తన సహజ కోరికలో.

ఈ మధ్య మరీనూ: ఇంటికి వచ్చిన ఎవరోహం-పెడమోహంగానే వుంటుంది. పైగా అపుడపుడు నా మీదికి సూటి-పోటి మాటలు విసురుతూనే వుంటుంది.

నేను మాత్రం అవిమాటలను తేలిగానె తీసుకుంటాను మా ఇద్దరి మధ్య జరిగే సంభాషణ చాలా వరకు సరసంగానే వుంటుంది.

సరసం హద్దుదిరితె విరసం అవుతుంది అన్నట్టు ఒక్కోసారి మాటకు మాట అందించేసరికి మా బావమ్మగారు కాస్త ఉద్విగ్నత నొందుతుంది. ఆ మనుషిణంలోనే. ఇహ చేసేది లేక, మరెక్కడైనా ఏలాయనం చిత్తగించక తప్పదు. ఎక్కడికి వెళ్ళినా: తిరిగి భోజనవేళకు మాత్రం ఇంటికి రావలసిందే లేకపోతే "ఆవిధ నా కోసం ఎదురుచూస్తూ ఆలాగే వుంటుంది అన్నవిషయాన్ని మరిచిపోకూడదు."

అది నా"జీవిత చరిత్ర"లో అవిడకు నాపైగల ప్రేమాభిమానాలకు మచ్చుతునకగా పేర్కొనవచ్చు.

"యినా ఒరే 'ఆనంద్' దేనికైనా ప్రాపంతంటూ ఉండాలిరా ఇంతకీ నీ పెళ్ళి కబ్బలాచూసి భాగ్యం అలడ్డూలు తినేయోగం నాకుంటెగా; అంది బావమ్మ ఒక్క మా బావమ్మనే కాదు ఎవరు ఎవరితోనైనా అలా అన్నారుఅంటె చాలు నాబిళ్ళ మంకుతుంది.

"ఇదో బావమ్మా! మీకాలెంగిక్కు లైదు. కాపాలంటే పని ఇవుదే స్వీట్ హౌస్ కళ్ళ కావలసినవ్మిలడ్డూలు తిని విస్తాను. ఇక నువంటావా ఎనపలోన బ్రాంటి మనవుజ్ని చూసిగాని పోవు. ఆ పూచి నాది" అన్నాను. వచ్చే నవ్వును ఆపుకుంటూను.

"ఏమోరా; ఆ పూచీలు-పేచీలు నాకెందుకు" ఏదో త్వరగా ఇన్ని అమంతలు నెత్తిమీదబడితే ఈ ఇల్లు పిల్లాజెల్లతో కిలకిలలాడుతుందని నా ఉదేలాటం. నేనా కాటికి కాలు చాచిన దాన్నైతి. ఇహ నీ ఇష్టంరా బాబు" అంది బావమ్మ గాద్గికంగా మా బావమ్మ అలా అనడంతో నాకూ కాస్త బాధ బరగానే అనిపించింది.

అందుకే ఆవిడలో పోయిన ఉత్సాహాన్ని కల్గించాలి. అన్న ఉద్దేశ్యంతో మళ్ళీ సంభాషణ మొదలెట్టాను.

"బావమ్మగారు, నాకు తెలియకడుగుతాను. ప్రేమించి పెళ్లి చేసుకుంటె బాగుంటుందా? పెళ్ళి చేసుకుని ప్రేమిస్తే బాగుంటుందా? కాస్త చెప్పవు" అన్నాను అనునయంగా.

"పెళ్లి చేసుకోవడంలో మంచి బాగు ఏమిటిరా! నాకా తెలియకడుగుతావు రోజూ యూనివర్సిటీకంటూ వెళ్తావు. నీవు చేసే రిపెర్సి అదేనట్రా."

నాకు ఎక్కడిలేని నవ్వువచ్చింది.

మళ్ళీ బావమ్మగారె మొదలెట్టింది. "ప్రేమలూ-పెళ్ళు అంటూ ఇవుదే గాని మా కాలంలోఅవుతె అప్రేమలూ సింగినాదాలంటూ ఉండేవా! పెళ్లి కాకముందు 'నన్ను' మా తాతయ్యా మీ తాతయ్యను 'నేమ' చూసాంట్రా ఏదో పెద్దలు పెళ్లి నిశ్చయించారు. అంటె అది అంతే అయినా అవుదు మా వయసు ఎరిజాలా! నాకు 'పదీ' అయిలకు 15. పెళ్లి అంటె ఏదో బొమ్మలపెళ్లి అనుకున్నాను. తీరా అర్థమయే సరికి నా పెళ్లి అయిపోయింది. అయినా ఎంత ఇదిగా ఉండేవారిమో! నన్ను విడిచి ఛక్కరోజూ ఉండేవారు కాదనుకో. మల్లేలు. మంచి మామిడిపళ్ళు (కాయలు), చెఱకు గడలు ఒక్కటేమిటి. ఎంత ప్రేమతో తెచ్చేవారో! ఆరోజుల్లో..."

"బావమ్మ కాపీ గట్రా ఏదేనివుందా లేక అలాగె "ఆరోజుల్లో-మిరోజుల్లో" అంటె, వింటూ కూర్చొవాలా. అన్నతంతో మా బావమ్మ నోటికి తాళం వడ్డది.

"ఐనాను. ఇందాకపరందామయ్య

(మిగిలిన 5వ పేజీలో)

మహాపుణ్యక్షేత్రము-శ్రీ యాదగిరిగుట్ట

పునరావృత్తి శాశ్వత విపులోత్సాహ.
సిద్ధి ప్రజ్ఞాపేనకు దయచేసినట్టి.
యా నృహరీశ్వర విభు క్షేత్ర
నుదిగమించు
జనులు పాపంబువలన యోధనమ
గాంచు.

అలనాటి భక్త పరిరక్షణార్థం ప్రత్యక్షమయి, కడుజీవంచి, కటాక్షించి కాపాడి, అయిన జీవితమును తరింపజేసిన, శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి దివ్య క్షేత్రమును దర్శించిన వారికి మోక్షమును లభించుట, స్థలమహిమతో, దాదాపు ఒకవంద సంవత్సరముల నుండి. యాదగిరి క్షేత్రము ఒక మహా పుణ్యక్షేత్రముగా వీరాజిల్లుచున్నది.

ఆంధ్రప్రదేశ్ పుణ్యక్షేత్రములలో రెండవ తిరుపతిగా తెలంగాణాలో యాదగిరి క్షేత్రము హైదరాబాదుకు 40 మైళ్లదూరములో. నల్గొండజిల్లాలో కలదు. యాదగిరిగుట్టపై యీక్షేత్రము వెలసినందున. యీ క్షేత్రము పేరు 'యాదగిరిగుట్ట' గానే వ్యవహరించ బడుచూ. ప్రసిద్ధిగాంచినది.

హైదరాబాదునుండి విజయవాడ రైలుమార్గంలో రాయగిరిస్టేషన్ నుండి కిమీ॥ దూరములోవున్న తీక్షేత్రమునకు హైదరాబాదునుండి బస్సు సౌకర్యము కూడ కలదు. రాయగిరిస్టేషన్ నుండి గుట్టవరకు లోకల్‌బస్‌లు. మరియు టాంగాలు. ఎడ్లబండ్లద్వారా గుట్టకు చేరుకోవచ్చును. రాయగిరిస్టేషన్‌లో దిగగానే చిన్నచిన్న కొండంతో, పలనాతో, పంటపొలాలతో, ప్రకృతి శోభతో, అల్లంతదూరాన. యాదగిరి గుట్టపై కనిపించే ఆలయ దృశ్యాలు, భక్తులకు. ఎంతో తన్మయతను. గావించి భక్తిపారవశ్యమును కల్గించుటాయి, రాయగిరినుండి కాలినడకన కూడా వందలాది భక్తులు, యాదగిరి గుట్టకు చేరుకుంటూవుంటారు. రాత్రి వేళల్లో దేదీప్యమైన దీపకాంతులతో యాదగిరి క్షేత్రి దృశ్యములు చాలా దూరమువరకు కనిపిస్తుంటాయి. యాదగిరిగుట్టపైకి ప్రవేశించుటకు. ముందుగల ముఖ్యగోపురద్వారము. దాదాపు అరమైలు దూరమునుండి లిచ్చుచున్న భక్తులకు కనిపించుచు శ్రీ స్వామివారి దివ్యసుందర రూపమును తలపునకు తెస్తూ ఉంటుంది.

ముఖద్వారము ఎడమవైపునుండి కొద్దదూరానికి పొవుటకు మెట్లుర్దు కలదు. కుడివైపునుండి ఒకపర్లాంగు దూరములో పైకి వెళ్ళుటకు మరొకమెట్ల దారికలదు.

ముఖద్వారము నుండి లోపలికి చేరుకోగానె గుట్టపైకి వెళ్ళుటకు గల ముఖ్య దారికి ఎడమవైపు నుండి

బి. నరసింహులు

దేవాలయ ట్రస్టుబోర్డు సభ్యులు

కూడా దారి కలదు. అయితే ఎక్కువగా భక్తులు ముఖద్వారము నుండి నేరుగా గల దారి నుండి పైకి వెళ్ళుతుంటారు మెట్లు ఎక్కువ పైకి వెళ్ళుటకుమధ్య మధ్య విశ్రాంతి తీసుకొనుటకు. అక్కడక్కడా ఆసనములతోకూడి విశ్రాంతి మంటపాలు ఏర్పాటు చేయబడినవి. మెట్ల ద్వారా పైకి చేరుకోగానే గుట్టపై సువిశాలమైన స్థలములో, బహుముఖ ద్వారాలతో, బాగుగా తీరిన నక్షత్రముల కట్టడములతో, వివిధ విధులతో కొంచెము ముందుకు పైకి వెళ్లగానే, ఎదురుగా కన్పించే చతురస్రాకార మంటపము, దానికి చుట్టూ గల నక్షత్రములు. మరి కొంచెం ముందుకుడివైపున, పుష్కరిణికి వెళ్ళే మార్గము. ఆ మార్గములో నిర్మాణమైన కళ్యాణమంటపము. ఎదురుగా, గర్భగుడిలోకి వెళ్ళు ఆలయ ముఖద్వారము లతో, యాదగిరి మహాక్షేత్రము, భక్తుల పాలిటి మహాపవిత్ర నగరముగా, చూపరులకు ఎనలేని ఆనందాన్ని అనుభూతిని కల్గిస్తుంటుంది. గుట్ట క్రింద గల ముఖద్వారము. పైనగల అన్ని ద్వారాలు, ఆలయనిర్మాణాలు, దక్షిణ దేశపు పద్ధతుల ననుసరించి నిర్మాణము చేయబడినది.

పుష్కరిణిలో స్నానంచేసి పవిత్రులైన భక్తులు. స్వామి దర్శనార్థం బారులుబారులు తీరి, గంటల తరబడి క్యూలలో నిలబడి. ఆలయ ముఖద్వారము నుండి, దిగువన గల గర్భగుడిలో ప్రవేశించగానే అక్కడ వినిపించే గుడిగంటలు. స్వామివారి దర్శన భాగ్యానికి మరింత ఆతురతను, కల్గిస్తుంటాయి. ఆలయములో లోపల భాగములో గల చిన్నపాటి గదులో అతి ప్రశాంత వాతావరణములో, వెలసి వున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వేలాది భక్తజనులకు, దర్శన భాగ్యమును కల్గిస్తూ. భవబంధాల నుండి విముక్తి కల్గిస్తూ. శాంతి సౌభాగ్యాలను ప్రసాదిస్తూ. భక్తుల పూజలనందుకొంటున్నాడు.

గుట్టపైనను, దిగువ భాగమునకు భక్తులు ఉండుటకు దాదాపు 200 గదులు కలవు. వీటిలో కొన్ని అద్దె తన సౌకర్యములతో కూడిన పద్దతులతో నిర్మింపబడిన భవనాలు కూడా కలవు. ఆలయ ఏకమాత్ర ముఖ్యపాత్రలను యిచ్చు యేర్పాటు కూడా కలదు.

కొండపై గల భక్తుల భోజన సౌకర్యమునకు కావలసిన వస్తువులన్నీ కొండపైననే లభ్యమవుతాయి. మంచి నీటి సౌకర్యము, మరుగుదొడ్లు, ఎల హారతులు, ధర్మపైద్యశాల, కళ్యాణ కట్ట. పూజాప్రతిమలు జరుపుకొనుటకు సువిశాలమైన మంటపము. మొదలగు సదుపాయములు సక్రమ పద్ధతులలో కల్పించబడినవి. పరిశుభ్రత, ఆరోగ్యముల గూర్చి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొనబడుచున్నవి. ఆలయ పవిత్రతను కాపాడుచు. శాంతి భద్రతలను నెలకొల్పుటకు రక్షకభట దళము కూడా ఎల్లప్పుడూ విధి నిర్వహణలో వుంటుంది. దేవస్థానము వారి యాజమాన్యములో ఒక క్యాంటీన్ కూడా నిర్వహింపబడుచున్నది.

దేవస్థానమువారు భక్తులకు అన్ని విధాలైన సహకారమును అందజేయుటకు ఒక సమీక్షణ కేంద్రము, మరియు పెరిపోస్ సౌకర్యము కూడ గలదు. దేవస్థానమువారు 'సంస్కృత విద్యాపీఠం' అను పేరుతో ఒక సంస్కృత పాఠశాలను, అర్చకుల శిక్షణ కొరకు ఆగమ పాఠశాలను నిర్వహిస్తున్నారు.

ఉదయం 4.30 లకు సుప్రభాతం మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం. తిరిగి సాయంత్రం 7.30 లకు ఆరాధన రాత్రి 8-30 లకు రాజభోగం. ప్రసాద వినియోగము మొదలగు పూజా కార్యక్రమాలతో స్వామివారి ఊరేగింపులతో, వ్రతములతో పలువిధములైన అర్చనలతో, యాదగిరి క్షేత్రము కలియుగ వైకుంఠముగా భక్తజనుల, మనస్సులను రంజింపచేస్తున్నది.

శివరాత్రి, శ్రీరామనవమి. శ్రీనరసింహ జయంతి, శ్రీ కృష్ణ జయంతి, మొదలగు ప్రత్యేక పండర్వాలలో జరిగే ప్రత్యేక ఉత్సవాలలో, శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు చాలా ప్రసిద్ధి గావించినవి. వారంరోజుల పాటు జరిగే యీ బ్రహ్మోత్సవాలకు. దూర దూర ప్రదేశాల నుండి వేల సంఖ్యలో హాజరవుతారు. యీ వారం రోజులు ప్రత్యేక అర్చనలు పూజలు, స్వామివారి ఊరేగింపులు, మొదలగు వాటితోపాటు ధార్మిక, సంగీత, సాహిత్యములతో కూడిన పలు కార్యక్రమాలు జరుగుతాయి. ఉపన్యాసాలు, హరికథలు, కవిపండిత సమ్మేళనాలు, సంగీత కచ్చేరీలు మొదలగు కార్యక్రమాలు, ఆయా రంగాలలోని సుప్రసిద్ధులు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు.

(మిగిలిన 5వ పేజీలో)

గుడిసెలు కాలిపోతున్నై

గతవారం తరువాయి

అందుకే "ఇదం ద్రాహ్యం. ఇదం అత్రంగా—కవ్వబిగించి ముంచుకు పదు:" అంటూ ఉద్బోధించినాడు మహాకవి భీమన్న.

ఒక అంశాన్ని పట్టించే తీరులోనే మహాకవిలక్షణం కనబడుతుంది. దర్శనబలం స్పర్శనబలం సమానసమ్మిళితలో ఉన్నప్పుడే కవిత్వం రమణీయత్వాన్ని సంతరించుకుంటుంది. ఈ సంపుటిలో శ్రీ భీమన్నగారు—"దసనర్పంగంలా శిశరదంగం—నీ తా దాపులా చిత్రాసుధాకరం" అని ఉగాదిని వర్ణించినప్పుడు,—"దినకరుడు కార్మికుడు—దాన్యకరుడుకర్షకుడు—ఆప్రవాడితో ఊక్రిందివాడు—విద్యుత్సుందేకత సిరుడిదాగరికుల" అని రైతు గొప్పతనాన్ని చెప్పినప్పుడు,—"పంగి చూచింది సింగం—వాంతి చేసికొన్నది. పొట్టకుంగి—దాదతో అలసిరాలు భగ్నంబినపనాగినె—తలంలోని ఆదేసలు ఉపపడం మొదలిడిన్నై" అని నింగిని మనిషిగా చిత్రించినప్పుడు వారి వర్ణనా వైదుష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ పైన పేర్కొన్న పంక్తులు ఈ సంపుటినుండి స్థాలీపులాకన్యాయంగా చూపినవి మాత్రమే ఇక శ్రీ భీమన్నగారి ఒజాసుప్రకటన చర్చణం పట్టిన కవిత—"ఊరిని వాడు" సంప్రదాయబలంతో, ధ్వనివైభవంతో, అలంకార సౌందర్యంతో వ్యవహారోక్తి రమణీయతలతో హరిజనుణ్ని గిరిజనుడైన శివునిగా వర్ణిస్తూనే మరొక వైపు ఆదునిక సమాజంలోని పూతి పరుగుల భాగకలను, దాంబిక నాగరికతను. వెర్రివేషాలను మెత్తిమెత్తగా ఎత్తిచూపడం ఒక్క భీమన్నే చేయగలడేమో అనిపిస్తుంది. అనిపించటమే కాదు. నిజం కూడా. ఈ ఒక్క కవితకే అవార్డు ఇవ్వొచ్చు. అందుకే ఇచ్చారేమో: ఈ కవితలో హరిజనుణ్ని "అడుక్కు బ్రతికేవాడు"అన్నప్పుడు 'అడుక్కు' లోగల వ్యావహారికభాషా ప్రయోగసంజనితమైన శ్లేష సహృదయులు అలనూపుతుంది. శివుని జటాజూటంలోని చంద్రరేఖను 'వెన్నెలవెండిదమకం' అనీ 'కల్లుపాయ' అనీ అనడం. గంగాతీర్థాన్ని 'కల్లు' అనడం పద్యోచిత్యానికి దీపి కలిగిస్తున్నాయి. శివుణ్ని "పాదరసం మగదిరేగా"దనడం ఒక్కచోట నిలువజాలనివాడనే అర్థాన్ని ఎంతోరమ్యంగా చెపుతుంది. అలాగే శివునికి "తన జీర్ణాంధతనుస్సే పూర్ణేందుశ్రేయస్సు" అని చెప్పటం శివుడు తమోగుణం కలవాడనీ అయినా అతను చంద్రశేఖరుడని సంప్రదాయజ్ఞతాప్రాప్తితో ధ్వనింపజేయడమే. "పవిసిటిలేని ప్రజాసేవ పవిలేని మంగిలతనం" అనే మాటలు నవ్విస్తూనే ఈ నాటి సమాజసేవా ధోరణిని చూపిస్తాయి.

శ్రీ భీమన్న గొప్ప తత్వవేత్త, పరబ్రహ్మతత్వంవారికి కొట్టినపండే. వేదాంతతత్వాన్ని విశ్వసత్యాన్ని విప్పి చెప్పిన ప్రజాజీవనకవిత "వితవాలపడి" "సృష్టిలోని ప్రతిపరమాణువూ ఒక జీవద్దీపం—అంతకుముందూ అది శక్తే—అ తర్వాత అదిశక్తే—శక్తి సత్యం దీపం శివం, వాటిపేరాస

(మిగిలిన 5వ పేజీలో



21 వ వారం
జి.పి. సిప్పీసమర్పించు
షో తె
(70ఎం.ఎం. అండ్ స్టీరియోఫోనిక్‌సౌండ్)
రామకృష్ణ-70ఎం.ఎం.
70ఎం.ఎం., ఫిలింస్ ప్రదర్శింపబడుచున్నది
2.00. 6.00. 9.45
మనోహర 2.30.6.00.9.30.
సినిమాస్కోప్

ఆఖరి వారం
ఎన్. ఎ. ఇంటర్నేషనల్స్
వారంట్
(ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం: ఆర్. డి. బర్మన్
తా॥ దేవానంద్. జీనత్ అమన్. ప్రాణ్
నవరంగ్
3.30. 6.30. 9.30.

27-2-76 శుక్రవారం గొప్ప ప్రారంభం!
అకీరా అప్పు
ముఝేజీనేదో
MUJHE JEENE DO
సంగీతం: జై దేవ్ పాటలు: సాహిర్
సునీల్‌దత్, సహిదా, రాజేంద్రనాథ్, నాక్, తరుణ్‌బోస్, ముంతాజ్.
27వ తేది నుండి 29 వరకు రోజూ 4 ఆటలు: 12.30, 3.30. 6.30. 9.30
అశోక్ ఆశా ? ? ?

నేడే చూడండి నేడే చూడండి
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుచున్నది.
సున్నితమైన హాస్యంతో,
శ్రుతిమించని శృంగారంతో నిండిన.....

విజయావారి వినోదాల విందు
శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్
రచన: నాగిరెడ్డి-చక్రపాణి దర్శకత్వం: చక్రపాణి సంగీతం: బాపు
విజయాంజనేయ VIJAYA
కాంతారావు, జగ్గయ్య, జి. వరలక్ష్మి,
అల్లు రామలింగయ్య, పద్మనాభం, రమాప్రభ.
శాంతి మీరా శోభన ప్రశాంత్
ఎయిర్‌కూల్డు ఎయిర్‌కూల్డు కాలాంగర్ ఎయిర్‌కూల్డు
నేడు 4 ఆటలు: 11.30. 2.00. 6.00. 9.30

మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి !
దుర్గ కళామందిర్-(రంగశాల) అంబే-(అమ్మం)
—బి. పరమేశ్వరరావు అండ్ కో విడుదల

గొప్ప పౌరాణిక చిత్రం!



"వీరాభిమన్యు"
(సరిత్రకెక్కిన పేరు)
ఎన్.టి. రామారావు, శోభన్‌బాబు, కాంతారావు,
కాంచన, పద్మనాభం.
దీపక్ చిత్రాణి
2—30, 6—00, 9—30.

(శివ పేజీ తరువాయి)

కలిసి చెప్పారు. ఎదురింటి 'మీనా క్షమ్మ మేనకోడలు' పెళ్ళాడుతుంట. సంబంధంమంచిదిపెళ్లి చూడమన్నారు" అన్నాను కాపీ సిప్ చేస్తూ.

"ఏమిటిమిటి! ఎదురింట మీనా క్షమ్మ మేనకోడలా! ఎవరిట్టు కూల్చ తానికిరా! చీ! చీ..... రామరామ. దాన్ని నీ కంటగడ్తాను" అయినా పరధ్యాన మనకు పనమేం పాపం చేశామట్రా. అదేదో వాడి కొడుక్కి చేసుకొమను, ముదనష్టపొడూ-వాడూనూ".

అంటూ తారాజువ్వలా ఎగిరి పడింది-బామ్మ—'ఆపరేకు' ఆవేశం వచ్చింది అంటె అది అంతె. "అనవసరంగా ఆయన్ని చూసించడం ఎందుకని. "కళ్యాణమొచ్చినా కక్కు వచ్చినా ఆగదు" అంది మీలేగా బామ్మా ?" అన్నాను-సానుభూతిగా.

"ఔనురా! అది భగవన్నిర్ణయం అన్నానే అనుకో అంధనా మానవ ప్రయత్నం అంటూ ఉండాలికదరా! అంది బామ్మ.

రోజులు గడిచి పోతున్నాయ్.

మరుసటిరోజు పట్నం వెళ్లాను. అనగా, అన్నం వడ్డించి కంచం పక్కన కూర్చున్న మా బామ్మ.

"ఒరే! అలా పట్నంలో ఎన్ని రోజులని చేయ్ కాల్చుకుంటావ్. చెప్పు, హాయిగా పెళ్లి చేసుకుంటె ఆ కష్టం తప్పేది గదట్రా". అంది.

"అయితె బామ్మ, నా కూడా నీటికి రాకూడదు. నేనూ వారం-వారం రావడం తప్పుతుంది పైగా ఇద్దరం ఒకే బాట ఉన్నట్టు, వుంటుంది." అన్నాను పెల్లగా, కంచంలో చేయి కడుగుతూ.

"నీ వెదుసు మరీ బావుందిరా! వెనుకటికి ఎవరో "మహమద్ దగ్గరికి గుట్ట రాకపోతె గుట్ట దగ్గరకు 'మహ్మ మ్మద్' వెళ్లలేదా! అన్నంటుందిరా నీ వెదుసు. అయినా పల్లెలో చేయించు కున్న ఈడిగం బాలదని పట్నంలో కూడానా : అదేం కుదరదు. నీవుపెళ్లి చేసుకోవాలి. అప్పుడు పట్నంలో నీ కడవ దొక్కాలి హాఁ :" అంది బామ్మ శపథం చేసినట్టుగా.

ఈ మధ్య నా మీద బెంగ-మరీ ఎక్కువైంది. మనిషి పూర్తిగా వీర సించి పోయింది నాలుగైదు రోజుల నుండి మా ఇద్దరి మధ్య 'మూగల మాటలే'గాని. 'మాటల మాటలు' లేవు.

ఓ రోజు నేనే (అన్నాను)

"బామ్మా, అలా కోపంగా వుంటె ఎలా చెప్పు. ఒక రెండు నెలలు గడు వివ్వు. రబ్బరు బొమ్మలాంటి అమ్మా యిని తెల్సి నీ ముందుంచుతాను" అన్నాను, నవ్వుతూ.

"ఒరేఆనంద్ నాకు రబ్బరు బొమ్మలూ, పిండిబొమ్మలూ అక్కర్ల లేదురా! మనసున్న ఒక మంచిమనిషి స్నేహంగా ప్రేమతో. అంతకు మిం చిన అనురాగంతో నిన్ను నిన్నుగా గుర్తించే 'ఒక అమ్మాయి' అవుతె చాలురా!" అంది బామ్మ.

"బామ్మగారి మాటలు నన్ను ముగ్ధుణ్ణి చేశాయ్.

సరే రెండునెలలుకాదు మూడు

"బామ్మగారూ-బహాదురీ"

నెలలు గడువిస్తున్నాను. ఈలోగా తాడో-పేడో తేల్చుదా సరి అలా కాదూ నేనే. ఏకాశో, రామేశ్వరమో వెళ్ళిపోతాను. లేదా: ఆమరణ నిరా హార దీక్షనయినా చేస్తాను. అంటే నమ్మా" అంది బామ్మ.

"అంటె హంగర్ స్ట్రైకుకు నీ వరకూ వచ్చిందన్నమాట.

మనసులో అనుకున్న నేను.

'అబ్బే తాడో పేడో ఏంబర్మ బామ్మ మూడునెలలు తిరిగేలోగా ముక్కుకు తాడుపడిగించి 'మనవరాల్ని' నీముందుంచకపోతే నాపేరు ఆనంద్ కాదనుకో: అంటూ బామ్మగారికి అభయమిచ్చాను. అప్పటికిగాని ఆవిడ కళ్ళల్లో ఆనంద రేఖలు ప్రసరించ లేదు.

ఈ మధ్య మా బామ్మగారు మహా బిజీగా వుంటుంది. ఎక్కడ అడ పిల్లలున్నారు అని తెలిసేదాలు అక్కడికి కబురంపి వారిని స్వయంగా ఇంటికి రప్పించి మరి మరీ పరీక్షించి తన శల్య పరీక్షలో నెగ్గినవారిలో, వారానికొకరినో ఇద్దరినో. నాకు చూపించేది మా బామ్మ ఓనాడు జలజ అనే ఓ అమ్మాయిని చూశాకమ్మాయి ఎలా ఉందిరా?' అడిగింది బామ్మ పిదానంగా కూర్చుంటు.

"అమ్మాయికేమైంది 'పత్రపుతున క'లా వుంది.

నోరు మూసి వున్నంతవరకు. నోరు విప్పిందో ఏ టూర్‌పేస్టు అడ్వర్టయిజుమెంట్' కవుతే బావుం దును, అని విస్తుంది. అన్నాను పచ్చే నవ్వును ఆపుకుంటూ.

అంటె అమ్మాయ్ బాగ లేదంటావ్ నాకు తెలుసురా! ఒరే! ఆకారేణను చూసి మగరూపమని. సువర్ణము వర్ణంలా వుందని, సుబ్బలక్ష్మిలా చూసి బాళ్ళమ్మ లావుగావుంది. అదికూడా 'పిపాలా' తయారవుతుంది ఏదో తెని టిక్స్ గినెటిక్స్ అని రాసి పొట్టిగా వుందని 'అనురాధకు' ఆహాంకారం ఎక్కువ అంటివా! ఇపుడు అంతా అందంగా వున్న జలజనేమో! పళ్ళు బాగలేవు, అని అందరికీ అన్ని వంకలు చెబుతావేం చిన్నకు రా! నన్నింతగా బాధపెడ్తావు. ఇంతకీ నీ మనసులో ఉందేదో సూటిగా చెప్పరా అంది బామ్మ, నన్ను పనిగట్టా.

మా బామ్మ అలా అనడంతో నా కడుపులో గుండు పడ్డట్టయింది.

'మదిలో' మెరిసె 'విజయ'ను ఎలా మరిచిపోను!

కాదని బామ్మగారిని ఎలా ఒప్పిం చను.

'విజయ'ను గూర్చిన అసలు విష యం బామ్మగారికి తెలిసింది. అంటె బలహీనమైన మా బామ్మ గుండె, ఎవుడు ఆగిపోతుందా" అన్నది నా బెంగ.

'పరిస్థితి' అడకత్తెరలోని పోకలా వుంటె.

మనసు గతంలోకి పరుగెత్తింది.

అవి యూనివర్సిటీలో చదువు తున్న తొలిరోజులు సుమారు అర గంటసేపు ఉగుతూ అందరి నీ జోకొడుతూ 'నిండు చూలాలి'లా నడిచే సిటి బస్సులో వెళ్లేగాని మా రిసెర్చి సెంటర్ వచ్చేదికాదు.

నిజంగా అదొకవింత అనుభూతి మరువలేని, మరపురాని రోజులు. నా జీవితంలోనే మలుపుతెచ్చిన మధుర సంఘటనఅది. మా తరువాత రెండో స్టేజీలోనే బిడారుగిరు అమ్మా యిలు గుంపుగా ఒస్సెక్కేవారు. వీరి ఎలా సమీపం వచ్చిత్రమను కథా.

ఎవుడు ఏ విధంగా ఏ సంఘటన జరిగి ఎవరెవరి మధ్య తెగనిబంధాన్ని ఏర్పరుస్తుందో అనూహ్యం కదా !

వారంపరిలో నా మనసులో బాటు కళ్ళను ఆకట్టుకున్నది. 'విజయ' యాఎం ఒక్కటే. ఎసిడినిమ్మఛాయలా నాజూకు అయిన ఆకారం వింత కాంతుల్ని వెదజల్లుతున్న ఆ నయనాలు 'కనిపిలేనే కందిపోయే'లా వున్న ఆ చెక్కిళ్ళు. ఆ జుల్లిగదుర ఇంద్ర చాపాన్ని బోలిన ఆ అధరాలు. వేయేల.

'అజంతా శిల్ప సుందరి'ని సహితం మారిపించవేసే మమిరకోమలి విజయ ఎదురుగావుంటె ఎవరినైనా ఆట్టె ఆకర్షించడంలో వింతఏముంది ?

బస్సులో వున్నంతసేపు నా కళ్ళు విజయ 'మదిని' అన్న సంగతి 'విజయ'కు తప్ప మరొకరికి తెలియదు.

అది మరువలేని మధుర అను భూతి.

'ఒక్కరోజు విజయ కనిపించక పోతె చాలు. మనసులో వెలితిగా గోచ రించేది.

'మరుసటి రోజు విజయ ఆదరాల మీద ప్రసరించిన చిరునవ్వు రేఖలు' నాలో ఉపశమనాన్ని కల్గించేది.

అలా రోజు-రోజులు. నెలలు, సంవత్సరంగడిచింది. అయినా మా ఇద్దరి మధ్య చూపుల పలకరింపులే తప్ప మాటలు బాటల ఏర్పడలేదు.

"నా కళ్ళల్లో నిలిచిన సవాలక్ష ప్రశ్నలకు సమాధానం-విజయ దర హాసరేఖ ఒక్కటె అన్న సంగతి ఏనాటో గుర్తించాను.

ఓ రోజు బస్సు దిగుతూ ఉండగా కాగితాలకట్ట కనిపించింది. పెర్చేసి ఓ కథల పాటికి పంపదానికి సిద్ధం చేసిన 'స్క్రిప్టు' కాగితాలు అవి. చివరి కాగితాన్ని తిప్పిచూసిన నా కళ్ళను నేను నమ్మలేక పోయాను. 'పేరు' 'విజయ'—అడ్రెసు, అన్నీ ఉన్నాయ్.

మరుసటి రోజు 'విజయ'కు కాగి తాలు ఇస్తూ విషయ ఆల్‌ది బెస్ట్. అంటూ కాగితాలు విజయ కందిం చాను. మనసు, మనసు నవ్వులు విని రింది తప్ప మరో మాటాడలేదు.

"ఛీ! మాట వరుసకైనా థాంక్స్ చెప్పకుండా 'మూగదానిలా' ఏమిటి ప్రవర్తన- పైగా చదువుకుంది ఆ మాత్రం 'మ్యానర్స్' తెలియకుంటె ఎలా! నాలోని మనసు మూలిగింది.

కాఫీకు టైమ్ కావడంతో గబగబా వెళ్లిపోయాను. తరువాత నెల రోజుల నెలవులు అట్టె గడిచిపోయాయ్. ఓ రోజు ఉదయమే పేపరు తిరిగి వేస్తుండగా, నా కళ్ళ గుర్తించిన అక్షరాలను నేనే నమ్మలేక పోయాను. ప్రముఖ పత్రిక నిర్వహించిన కథల పోటీలో 'మూగవేదన' 'కుమారి విజయ'కు ప్రథమ బహుమతి నాలో ఉత్సాహం ఉరకలు వేసింది. ఆ బహుమతి నాకే వచ్చింది. అన్నట్టుగా పీలయ్యాను. కథ చదివినరోజె అను కున్నాను- 'కథలో పటుత్వంవుంది. అంతకంటె సహజత్వం శైలిలో నూత నత్వం వుంది. అనుచెప్పదలిచిందేదో సూటిగా చెప్పింది.

అదొక 'దమవీయమైన కథ' కథ చదివిన ప్రతి పాఠకుని రెండు కన్నీటి బొట్లను ఆశిస్తుంది.

'కథ చదివినంతసేపు విజయ అమాయకంగా నా ముందు వుండి మాట్లాడినట్లె' అనిపించింది.

ఏది ఏమైనా న్యాయ నిర్ణేతల ఉదా త్తతకు జోహారు అర్పించాను'విజయ' కు కంగ్రాట్స్ చెప్పాలి అంత వరకు నామనసుకు 'స్థిమితం' లేదు.

డైరీలో నోట్ చేసిన అడ్రెస్ తీసి విజయ ఇంటికి వెళ్ళాను. ఇంట్లో ఎవరూ లేరు. కొద్ది సేపట్లోనే విజయ వచ్చింది. 'హల్లో.కంగ్రాచ్యులేషన్స్ విజయగారు మీరు వ్రాసిన కథకు మొదటి బహుమతి". అన్నాను. చేతిలోని పేపరు చూపిస్తూ 'కళ్ళ లోకి సూటిగా చూసింది. మళ్ళీ అదే అమాయకమైన చూపు తప్ప మరో పలుకు లేదు. నాలోని ఉత్సాహం నీరు కారింది.

"కథలో చూపిన సంస్కారానికి నిజజీవితానికి పొంతన లేదన్నమాట చీ మీలాంటి వదోముఖ వినాశకుం డాలు. పేక వన్నెవులుబుండడం వల్లే దేశం ఇలా ఉంది."

మనసులో మదనపడ్డానకు అక్కడ ఇంకొక్క క్షణం ఉండబుద్ధి కాలేదు.

నేనూహించింది ఒకటవుతే జరి గింది మరొకటి నేను చెప్పేవరికి విజయ తన కుటుంబ పద్యులతోనో లేక మరేబామ్మతోనో కబుర్లాడుతూ కూర్చుంటుంది. నన్ను చూడగానే ఎంతో ఇదిగా ఆదరిస్తుందిని ఆ పరి చయాన్ని బాసటగా నిలిపి నా ఊహ సౌధానికి పునాదులు వేయాలను కున్నాను. "ఎంతటి క్రూరత్వం" అవ మానంతో కృంగి హద్దుమీరిన నా మనస్సు గతాన్ని నెమరువేస్తే మరో క్షణం ఆలస్యం చేయకుండా బయ ఉకు రాలోతున్న వాకు"

"ఇదో కాఫీ తీసుకోండి బాబు గారు"అంటూ మోకాళ్ళమీదకు లంగా నేసుకున్న ఓపని పిల్ల కాఫీ కప్పు బల్లమీద ఉంచి వెళ్ళింది.

"నో, థ్యాంక్స్! ఇపుడే తీసు కున్నాను. కాఫీకి మోహంవాచి మీ ఇంటికి రాలేదని. మీ అమ్మగారికి చెప్పు. ఆవేశంగాఅంటూబయటపడ్డాను

తలుపు బాటగా చిన్నబోయిన మొహంతో విజయ నిలబడి ఉండడం కూడాగ్రహించాను.బహుశా నేను అన్న మాటలు అమె వని వుంటుంది. బాధ పడ్తుందని తెలుసు అయినా నా ఉద్దే శ్యం కూడా అదే.

"కాలచక్రం కదులుతూనే ఉంది. కుండెడు తేనెలో ఒక్క విషపు చుక్క కలిస్తే ఏమవుతుంది? ఆ తరు వాత విజయ కనిపించినా తలపెకెత్తి చూడలేదు. నాపైపు తీక్షగ దృష్టిని మళ్ళించకుండా ఎదిక్షిస్తున్న విజయను గమనిస్తూనే వున్నాను.

"ఒకరోజు ఎటూ తోచక పోగా పార్కుకువెళ్ళానుదీక్షితిరావే వస్తుండగా ఎక్కడిమంచో గచుక్కున ఓ ఉత్తరం పుస్తకంలో పడ్డది. ఉత్తరం విప్పి తలపై కెత్తి చూశాను.

'డియర్ బాబూగారు'

మీకు ఏమని వ్రాయాలో తెలి యడం లేదు. ఇప్పటికే నాలో ఇను మంత సంస్కారం లేదని. నిర్దయు రాలినని ఊహించి ఉంటారు. అది సహజమే. మీ గురించి నాకంతా తెలుసు. కాని నాగురించి మీకేది తెలి యదు. సృష్టిలో భగవంతుడు ఏ వస్తు వును పరిపూర్ణంగా సృష్టించలేదు. అలా జరిగితే అవను ఎక్కడ మరిచి పోతారో, అని ఆయన భయం కాబోలు!

"అందమైన గులాబి ప్రక్కనె ముళ్లును మంచిని వెన్నంటి చెడును సృష్టించిన ఆ సర్వాంతర్యామి. నాలోని అందాన్ని—కళువుగోలు తనాన్ని మంచి మనసుతో తీర్చి దిద్దాడె తప్ప- వాటిని వ్యక్తపరుస్తూ నల్గురిలో నవ్వుతూ జీవించే అదృష్టాన్ని ఇవ్వ లేదు. నా వల్ల మీకేమైనా అవమా నంగా తోస్తే క్షమించమని అడగలేక పోతున్నాను. బహుమతి పొందిన 'మూగవేదన' లోని కథానాయిక—జీవితకథే—నా కథ :

అర్థమైనమనుకుంటాను.

ఇట్లు
'విజయ'

ఉత్తరాన్ని ఒకటికి రెండు సార్లు చదివాను. నివురు కప్పిన విజయిలో ఇంతటి హృదయ సంస్కారం వుందా! ఉత్తరంలో నన్ను కలవర పెట్టిందిల్లా ఒక్కటె "బహుమతి పొందిన 'మూగ వేదన' లోని కథనాయిక జీవిత కథే- నా కథ.

అయితె విజయ మాటాడ లేదు- అంటె 'మూగ - హే భగవాన్! ఎంతటి కఠోర శాపాన్ని విధించావ య్యా? నా హృదయం వికా వికల యింది. వెంటనే విజయ గుర్తుకు రావడంతో వెనకకు తిరిగి చూసాను. దూరంగా పూల చెట్టు క్రింద కూర్చొని దీక్షగా ఆకాశం వైపు చూస్తుంది.

"జయా" అంటూ భుజం మీద నా చేయి పడడంతో ఈ లోకంలోకి వచ్చింది విజయ.

వర్షించడానికి సిద్ధంగా వున్న శ్రావణ మేఘాల్లా వున్నాయ్ కళ్ళు. అవి ఆనంద బాష్పాలో, ఆశ్రుబిందు వులో చెప్పలేము. 'మనసులు కలిసిన రెండు విందు హృదయాలు పులకిం చాయి.

కోటలో దీపాలు వెలగడంతో చీకటి పటాపంచలైంది. "ఏమిటి? అలా బెల్లంకొట్టిన రాయిలా నిల్చున్నావ్? " అన్న మా బామ్మగారి కుదింపుతో ఈ లోకంలోకి వచ్చాను. 'ఓరె నీవన్న ఆ మూన్నెల్ల గడువు తీరింది. పెళ్ళి చేసుకోకపోతె మానెయ్. నన్ను 'కాశీ' పంపించే ఏర్పాటైనా చేసి పుణ్యం గట్టుకోరా!" అంది బామ్మ కోపంతో నా హృదయం ద్రవించింది.

"బామ్మగారూ నేను పుట్టింది ఎక్కడో నా వాళ్లు ఎవరో తెలియక పోయిన నన్ను ఆదరించి ఇంత వాణ్ణిగా చేసావ్. ఇన్నాళ్లు నీ మనసుకు బాధ కల్గిస్తే నన్ను క్షమించు". అంటూ ఇక ముసుగులో గుద్దులాట బాగుండ దని అసలు విషయం చెప్పాను.

ఆవిడ కళ్ళు విప్పారాయి. "విజయ సంగతి నాకు చెబితే అంగీకరించునని నీ అనుమానం.. ఒరే! అలా అని నీ ఆశలకు ఆశయాలకు సంకెళ్లు వేస్తూ నీ ఊహా సౌధాన్ని నేల కూల్చాలా! నీవు కోరుకున్న ఆడదానికి. తనకంటె మిన్నగా ప్రేమించే ఒక 'స్త్రీ' కి అండగా నిలుస్తూ నీ దారిన నీవు పయ నిస్తున్నావు." అంది బామ్మగారు ఎంతో భావ గర్భితంగా.

"బామ్మ బామ్మగారిని నే నెంత తక్కువగా ఊహించాను. ఆవిడలో ఇంతటి విశాల హృదయత, లౌకిక జ్ఞానం ఉందని తెలుసుకోలేక పోయాను."

పెద్దలందరూ కులమత సంకుచిత భావాలనువిడనాడి మా బామ్మ గారిలా ఆదరిస్తే- మా లాంటి వారి జీవితాలు 'నందనవనం' లాక మారేపోవుతుంది.

"బామ్మగారి-బహాదురికి మనసులో జోహారు అర్పించాను.

ఆదివారం
ప్రత్యేకత!
నేడే
ఈ ఆదివారం
రోజు
ఉత్సాహం
5 కప్ ఈవెంటు
ఇంకా ఎన్నో రేసులు
నేడు మొదటి రేసు
మధ్యాహ్నం 1.15 గంటలకు
ఆదివారంనాడు రేసింగ్ ప్రత్యేక వినోదం

ఈవారం
గ్రహఫలం
22-2-76 నుండి 28-2-76 వరకు
ప్రొఫెసర్ మూర్తి. ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ. 1-9-1118/20
దయానందనగర్. విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి
కేతువు, 25 నుండి
గురుడు మేషంలో,
కుజుడు వృషభంలో
శని కర్కాటకంలో,
రాహువు తులలో,
బుధ, శుక్రులు మకరంలో,
రవి కుంభంలో,
గురుడు 25 వరకు
మీనంలో, చంద్రుడు
వృశ్చికం,ధనస్సు,మకరాల్లో

మేషం
(అశ్వని. భరణి కృత్తిక.
ఏప్రిల్ 15 మే 14 మధ్య
పుట్టిన వారికి)
మీరు ఇటీవల కొలదికాలంగా ఎదురు చూస్తున్న శుభ ఫలితాలు శుక్ర శనివారా లలో మీకు లభించే సూచన లున్నాయి. మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమా లన్నీ దాదాపుగా విజయవంతం కాగలుబా యనీ చెప్పవచ్చు. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకా రాలు మీకు తప్పక లభిస్తాయి మీ ఆర్థిక పరిస్థితి తప్పక మెరుగు అవుతుంది. మీ కుటుంబమందలి వ్యక్తులకై విలువైన వస్తువులను కొనుగోలు చేయగల్గుతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు తప్పక విజయవంతం అవు తాయి. వృత్తి వ్యాపారాలలోకూడా త్వరిత మైన అభివృద్ధిని సాధించే వీలున్నది.

వృషభం
(కృత్తిక 2. 3. 4. రోహిణి
మృగశిర 1. 2.
మే 15 - జూన్ 14
మధ్య పుట్టిన వారికి)
ఆది సోమవారాలలో మీచేతికి కొంత డబ్బు అందుతుంది. అయితే అప్పులు హెచ్చుగా ఉండే అవకాశం ఉన్నందున మీరు మీ చేతిలోని డబ్బును బాల పొదు పుగా వాడుకొనవలసి యుంటుంది. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతోంది. సభలలో సమా వేశాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తు లతో పరిచయం వల్ల నూతన ఆదాయ మార్గాలు ఏర్పడే సూచనలున్నాయి. ఉద్యో గాలలో ఉన్నవారు తమ వాక్చాతుర్యంతో తమపై అధికారుల మెప్పును పొందగల్గు తారు. ప్రయాణాలు లాభదాయకమే కాగల వీలున్నది.

మిథునం
(మృగశిర 3. 4 ఆర్ద్రాపునర్వసు 1. 2. 3
జూన్ 15 - జూలై 14
మధ్యపుట్టిన వారికి):
డబ్బు కేసి కొరత ఉండదు మీరు ఎదురుచూడని మార్గాల నుండి కూడా మీకు కొద్ది మొత్తంలోనో. హెచ్చుమొత్తంలోనో మీకు తప్పకడబ్బు అందుతుంది. అయితే దానికి తోడుగా అప్పులు కూడా అంతకు మించినంతగానే ఉంటాయి ఎంత వద్దను కున్నా వ్యర్థమైనఖర్చులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది వృత్తి వ్యాపారా లలో పరిస్థితులు క్రమంగా మెరుగు అవు తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు రెండు మూడు నెలల్లోగా ప్రమోషన్లు పొందే అవ కాశాలున్నాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధఅవసరం.

(మిగతా 6వ పేజీలో)

వ్యవసాయ మార్కెట్‌కమిటీ, మధిర
తేదీ॥ 16-2-76
నెం. ఎం.సి.ఎం. 51/75-76
టెండరు నోటీసు
మధిర వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డులో ఈ దిగువ సూచించిన పనిచేయుటకు సీలువేసిన టెండర్లు సి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. జిల్లా పరి షత్ మరియు మునిసిపాలిటీలలో రిజిస్టరు తొలచిన కాంట్రాక్టర్ నుండి తి. 27-2-76 సాయంకాలము 2.00 గంటల వరకు మార్కెట్ కమిటి కార్యదర్శిగారిచే తీసు కొనబడును. అదేరోజు తి. 27-2-76 గంటల 3.00లకు సదరు టెండర్లు అప్పటికి హాజరైయుండు టెండరుదార్లు లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	అంచనా విలువ సుమారు	టెండరు పాటుదారుడు చెల్లించవలసిన డిపాజిట్	టెండరు ఫారము అమ్మకపు ధర	టెండరు ఫారము తిరిగి చెల్లించు ధర
1.	మధిర మార్కెట్‌యార్డు నందు వ్యవసాయ గిడ్డంగి నిర్మాణము.	రు. 22410/-	రు. 700/-	రు. 50/-	రు. 20/-

టెండరు పెట్టుటకు తి. 28-2-76 నుండి తి. 26-2-76 వరకు కార్యాల యము పనిచేయు రోజులలో ఆఫీసు వెళ్లింపి పొందవలయును. మిగిలి వివరములు కార్యాల యము పనిచేయు సమయములలో తెలుసుకొనవచ్చును. టెండరుదారు రిజిస్టేషన్ సర్టిఫికేటు మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపరచవలయును.

(సంతకం) కె. రంగారావు
కార్యదర్శి

(సంతకం) టి. కృష్ణమాచారి,
ఎగ్జిక్యూటివ్-ఇంజనీర్

ఆదివారం ప్రత్యేకత!
నేడే
వులక్‌పేట జింఖానా రేసుల్లో
ఈ ఆదివారాన్ని ప్రత్యేకమైన
రోజుగా ఉత్సాహం కల్గించే
5 కప్ ఈవెంటు మరియు
ఇంకా ఎన్నో రేసులు
నేడు మొదటి రేసు
మధ్యాహ్నం 1.15 గంటలకు
ఆదివారంనాడు రేసింగ్ ప్రత్యేక వినోదం

టెండరు ప్రకటన
ఒక సంవత్సరముపాటు క్రింది తెల్పిన మార్గాలలో ప్రయివేటు వాహనాల ద్వారా పాలను రవాణా చేయుటకు ప్రయివేటు రవాణా కంట్రాక్టర్ల నుండి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

	వాహనము పాటవము
1. చిట్యాల్-మునుగోడ-అమ్మనబ్రోలు	5 టన్నులు
2. చిట్యాల్-చౌటుప్పల్	5 టన్నులు
3. షాద్‌నగర్-కొత్తపేట	7 టన్నులు
4. షాద్‌నగర్ జాక్లపల్లి	7 టన్నులు
5. కర్తాల్-తుక్కుగూడా	రెండు వాహనాల ద్వారా 7 టన్నులు 5 టన్నులు
6. కర్తాల్-మద్దూర్-ఇరిన్	7 టన్నులు
7. బహీరాబాదు సంగారెడ్డి	5 టన్నులు
8. కల్వకుర్తి జడ్చర్ల	5 టన్నులు
9. కల్వకుర్తి-దిండి	5 టన్నులు
10 కల్వకుర్తి-దేవరకొండ	5 టన్నులు
11. గద్వాల్-కొత్తకోట	5 టన్నులు
12. పోచంపల్లి	7 టన్నులు
13. ఎర్రగడ్డ-చెర్ల-మొహమ్మదాబాద్	రెండు వాహనాల ద్వారా 7 టన్నులు 5 టన్నులు
14. మెదక్-పెద్దిరెడ్డిపేట	5 టన్నులు
15. కరీంనగర్-హుజూరాబాద్	5 టన్నులు
16. హన్మకొండ-హుస్నాబాద్	5 టన్నులు

టెండరు పాలాలను "రీజినల్ మేనేజర్, హైదరాబాదు, బాలాపంజల్, పెర్క ఫెరిసేట్ ఎదుట, హైదరాబాదు" నుండి 27-2-76 తేదీ సాయంత్రం 5 గంటలవరకు వసిచేయు ఏరోజైనా 1 నుండి 8 వరకు, 1-3-76 తేదీ వరకు పరుస నెం. 9నుండి 16 వరకు ప్రతి పార్టుకికి ఎకౌంట్స్ ఆఫీసర్. ఆం. ప్ర. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (పి) లిమిటెడ్, హైదరాబాదుపేరిట రు 20.00/- లకు డి.డి. గా చూపించి పొందవచ్చును. పరుస నెం. 1 నుండి 8 వరకు గల బిడములకు 3-3-76 తేదీ సాయంత్రం 4 గంటలు. మరియు పరుస నెం. 9 నుండి 16 వరకు గల బిడములకు 5.3.76 తేదీలోగాను టెండరు పెట్టాలు స్వీకరింపబడును.

అని అదేరోజున సాయంత్రం 4.30 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరువబడును. ప్రతి పార్టుకికి రు 2.00-00 చొప్పున పెకాన్ని ఎకౌంట్స్ ఆఫీసర్, ఆం.ప్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (పి) లిమిటెడ్, హైదరాబాదుపేరిట పంపాలి.

ఇతర వివరాలకు ఫోను నెం. 37542 ద్వారా సంప్రదించండి.

ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరు లేక అన్ని టెండర్లను తిరస్కరించు టకు హక్కు దిగువ సంతకం చేసినవారికి గలదు.

గమనిక:— 17-2-76 తేదీ ఆంధ్రభూమి దినపత్రికలో ప్రచురింపబడిన ఇదే ప్రక టనలో 1వనెం బిడము చిట్యాల్-గుడిబాల-అమ్మనబ్రోలును చిట్యాల్-మునుగోడ-అమ్మనబ్రోలు అని సవరించి చదువుకొనవలెను.

రీజినల్ మేనేజర్